RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 450 | 15 శనివారం ఆగస్టు 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

### రాష్ట్రపతి ప్రసంగం దేశ బలానికి

# నిదర్శనం

## : ప్రధాని మోదీ



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి చేసిన ప్రసంగంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. రాష్ట్రపతి ప్రసంగంలోని ఆలోచనలు దేశ బలానికి, ప్రతి భారతీయుడి ఆకాంక్షలకు నిదర్శనమని ఆయన కొనియాడారు.శుక్రవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రధాని స్పందించారు. "స్వాతంత్ర్య దినోత్సవ వేళ రాష్ట్రపతి చాలా ఉత్తేజకరమైన, ఆలోచింపజేసే ప్రసంగం చేశారు. ఆమె ఆలోచనలు మన దేశ శక్తిని, ప్రతి భారతీయుడి ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయి. వికసిత భారత్ నిర్మాణం కోసం పునరంకిత భావంతో పనిచేయడానికి ఆమె సందేశం మనందరికీ స్ఫూర్తినిస్తుంది" అని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు.అంతకుముందు, తన ప్రసంగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత దశాబ్ద కాలంలో దేశం సాధించిన ప్రగతిని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ, భారతదేశం వేగవంతమైన, సమ్మిళిత ఆర్థిక వృద్ధిని సాధించిందని తెలిపారు. "వికాస్ మరియు విరాసత్" (అభివృద్ధి, వారసత్వం) సమన్వయంతో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. 'వికసిత భారత్ ఏ 2047' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలందరూ సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలు, యువత, పేదలు, రైతుల సంక్షేమ పథకాలను రాష్ట్రపతి ప్రముఖంగా ప్రస్తావించారు. గత పదేళ్లలో 25 కోట్లకు పైగా ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని గుర్తుచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక సమ్మిళిత పథకమైన 'ప్రధానమంత్రి జన్ ధన్ యోజన' కింద సుమారు 59 కోట్ల మంది బ్యాంకు ఖాతాలు తెరిచారని, వీరిలో 32 కోట్లకు పైగా మహిళలు ఉన్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్ చట్టం ద్వారా రాజకీయాల్లో వారి భాగస్వామ్యం పెరిగిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తోందని అన్నారు.ఇటీవల జరిగిన పేపర్ లీక్ ఘటనలను ప్రస్తావిస్తూ, పరీక్షా వ్యవస్థలో అవకతవకలను అరికట్టి, పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని యువతకు భరోసా ఇచ్చారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడం వల్ల పెట్టుబడులు పెరిగి, ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారేనని, వారి శక్తితో స్టార్టప్ వ్యవస్థ దేశ స్వర్ణ భవిష్యత్తుకు బాటలు వేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రపంచ యవనికపై భారత్‌ను అగ్రగామిగా నిలబెట్టేందుకు పౌరులందరూ తమ వంతు కృషి చేయాలని రాష్ట్రపతి తన ప్రసంగంలో పిలుపునిచ్చారు.

# కేంద్ర మంత్రి నడ్డాకి అస్వస్థత..

## యాంజియోగ్రఫీ చేసిన ఎయిమ్స్ వైద్యులు



కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా అస్వస్థతకు గురయ్యారు. దీంతో గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. వైద్యులు ఆయనకు కరోనరీ యాంజియోగ్రఫీ నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఎయిమ్స్ వెల్లడించింది. ఎయిమ్స్ కార్డియాలజీ విభాగంలో నడ్డా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నారు. అస్వస్థతకు కారణాలపై వైద్యులు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి తెలిపింది.ఆగస్టు 13 సాయంత్రం నడ్డాకు అస్వస్థతగా అనిపించడంతో పరీక్షలు నిర్వహించినట్లు ఎయిమ్స్ అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇందులో భాగంగానే కరోనరీ యాంజియోగ్రఫీ చేసినట్లు తెలిపింది. ప్రస్తుతం నడ్డా ఆరోగ్యం నిలకడగా ఉందని స్పష్టం చేసింది. మరికొంత సమయం వైద్యుల పర్యవేక్షణలో ఉంచిన తర్వాత తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపింది.

### హిందూ కుటుంబాలను వేధిస్తూ..

# మైనారిటీలకు ఉచిత విద్యుత్ ఇస్తారా?

## : రాంచందర్ రావు ఫైర్



పాతబస్తీలో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఉచిత విద్యుత్ పథకం అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన... కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు.పాతబస్తీలోని మైనారిటీలు విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని, అందుకే వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామనే రీతిలో సీఎం మాట్లాడటాన్ని రాంచందర్ రావు తప్పుబట్టారు. నిబంధనలు పాటించడం లేదని, నిబంధనల ఉల్లంఘన జరిగిందనే సాకుతో హైడ్రా ద్వారా పేద హిందూ కుటుంబాల ఇళ్లను కూల్చివేస్తున్నప్పుడు చూపించని సానుభూతిని, విద్యుత్ బిల్లులు చెల్లించని మైనారిటీల విషయంలో ఎందుకు చూపిస్తున్నారని నిలదీశారు.ఒకవైపు సామాన్య పేద హిందూ కుటుంబాలపై హైడ్రాను ప్రయోగిస్తూ వేధింపులకు గురిచేస్తూ... మరోవైపు మైనారిటీల సంక్షేమం పేరుతో వారు బిల్లులు కట్టకపోవడాన్ని సమర్థిస్తూ ప్రోత్సహించేలా మాట్లాడటం కాంగ్రెస్ నైజానికి నిదర్శనమని మండిపడ్డారు. హిందువుల ప్రయోజనాలను పణంగా పెట్టి మైనారిటీలను ప్రసన్నం చేసుకునే బుజ్జగింపు రాజకీయం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని, ఖిలాఫత్ ఉద్యమం నాటి నుంచి నేటి వరకు వారి విధానంలో ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు.

### నేను కాంగ్రెస్ నాయకులను

# విమర్శించలేదు

## : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీలో బయట నుంచి వచ్చిన వారి పెత్తనం ఎక్కువైందంటూ తాను చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో రాజకీయ చర్చ నడుస్తున్న వేళ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ఎక్కడా కాంగ్రెస్ పార్టీ నాయకులను కానీ, పార్టీని కానీ విమర్శించలేదని... విమర్శించబోనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని... భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధి కూడా ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోనే తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతానని స్పష్టం చేశారు.పార్టీని నమ్ముకుని దశాబ్దాలుగా జెండా మోసిన అసలైన కాంగ్రెస్ నాయకులకు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రజాపాలనలో తగిన గుర్తింపు లభించాలనే ఉద్దేశంతోనే తాను మాట్లాడానని ఆయన చెప్పారు. సీమాంధ్ర పాలకులు, కాంట్రాక్టర్ల చెప్పుచేతల్లో తెలంగాణ ప్రభుత్వం లేదా పార్టీ నడవకూడదని సూచించారు. ప్రజాపాలన అంటే కేవలం పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల కోసం కాదని... పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేయాలని స్పష్టం చేశారు.

### తమిళనాడు ప్రభుత్వం,

## సీఎం విజయ్‌కి సుప్రీంకోర్టులో

# బిగ్ రిలీఫ్!



తమిళనాడులోని కరూర్ తొక్కిసలాట దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేస్తూ గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు తాజాగా స్టే విధిస్తూ కీలక ఆదేశాలు ఇచ్చింది.మద్రాస్ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ... ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలను ప్రశ్నించడానికి పిటిషనర్లకు గల హక్కును నిలదీసింది.

దారుణమైన ఘటనలో కుటుంబానికి ఆసరాగా ఉండే ఏకైక వ్యక్తి చనిపోయినప్పుడు, వారి పిల్లలకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వడంలో ఎలాంటి తప్పు లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ స్టే ఉత్తర్వులతో బాధితుల కుటుంబాలకు ఉద్యోగాలు అందించే ప్రక్రియకు మళ్లీ మార్గం సుగమమైంది, ఇది ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వానికి పెద్ద ఊరటగా నిలిచింది.

### నిబంధనల ప్రకారమే శ్రీశైలం

# నీటి వినియోగం

## : నిమ్మల రామానాయుడు



రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలపై ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. నిబంధనలకు లోబడే ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం నీటిని వినియోగించుకుంటోందని ఆయన స్పష్టం చేశారు.రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల సమస్యలను పరిష్కరించుకోవడానికి గోదావరి నదీ యాజమాన్య బోర్డు (+=వీదీ), కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (ఖ=వీదీ) సమావేశాలు ఎంతో కీలకమని మంత్రి పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య 66:34 నిష్పత్తిలోనే నీటి పంపకాలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ వైపు నుంచి ఉన్న అభ్యంతరాలను ఇప్పటికే జీఆర్ఎమ్‌బీ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. జీఆర్ఎంబీ నిబంధనల ప్రకారమే రెండు రాష్ట్రాలు పరస్పరం వ్యవహరించాలని సూచించారు.ఇదే క్రమంలో గోదావరి - కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టుపై కూడా ఆయన మాట్లాడారు. ఈ అనుసంధానానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని అన్నారు.

# గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు..

## రూ.1000 కోట్లు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వం



2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఈ పుష్కరాల పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలోనే పనులు ప్రారంభించి, ఆగస్టు నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో 'గోదావరి పుష్కరాలు-2027'పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కరాల ఏర్పాట్లపై శాఖల వారీగా జరుగుతున్న పురోగతిని కమిటీ సభ్యులు సమీక్షించి, అధికారులకు కీలక సూచనలు చేశారు.భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే 'టైర్-1' ప్రాంతాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కీలక ప్రాంతాల్లో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా సీనియర్ అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక డాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి, స్థానిక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులు, పండితులను భాగస్వాములను చేయాలని సూచించారు. భక్తులకు సేవ చేసేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలన్నారు. పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే పుష్కరాలు విజయవంతం అవుతాయని ఆయన పేర్కొన్నారు.

# ఆదిభట్లలో పారిశుధ్యానికి పట్టిన గ్రహణం!

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 14:-
రంగారెడ్డి జిల్లా: ఆదిభట్లలో పారిశుధ్య పరిస్థితులు రోజురోజుకూ అధ్వానంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'ఇక్కడ చెత్త వేయరాదు' అంటూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డుల కిందే చెత్తకుప్పలు దర్శనమిస్తుండటం అధికారుల పనితీరుకు అద్దం పడుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు.గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తోంది. దీంతో దుర్వాసన, దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు మాటలు చెప్పడమే తప్ప, క్షేత్రస్థాయిలో చర్యలు మాత్రం కనిపించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.చెత్త వేయవద్దని బోర్డులు పెట్టిన అధికారులు.. ఆ బోర్డుల కిందే చెత్త పేరుకుపోతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని





ప్రశ్నిస్తున్నారు. సమస్యలపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన అంతంతమాత్రంగానే ఉందని వాపోతున్నారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు ముందుగా తమ పరిధిలోని పారిశుధ్య పరిస్థితులను చక్కదిద్దాలని సూచిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి చెత్త తొలగింపు, మురుగు కాలువల శుభ్రతపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. లేకుంటే 'ఇక్కడ చెత్త వేయరాదు' అనే బోర్డులు పెట్టడం తప్ప.. వాటిని అమలు చేయించేది ఎవరు? అంటూ అధికారుల తీరుపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీకి ఘన స్పందన

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 14:-
ఇబ్రహీంపట్నం: యాచారం మండలంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా బీజేపీ అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాష, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరిపెల్లి అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశానికి స్వాతంత్ర్యం లభించి 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని, జాతీయ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ర్యాలీలో బీజేపీ







రాష్ట్ర ఎస్సీ మోర్చా సహకోశాధికారి తాంద్ర రవీందర్, రాష్ట్ర నాయకులు నాగని యాదయ్య, గోగికర్ రమేష్, అంబోజి జగదీష్, సర్పంచులు కొలను రమాదేవి మల్లారెడ్డి, ఆంబోజి రమేష్, నీలం ఝాన్సీ రమేష్, బిజేవైఎం నాయకులు వనవాడ రవీందర్ రెడ్డి, మండల నాయకులు కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీలో పాల్గొన్నారు.

# జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ

హైదరాబాద్ ఎస్టేట్ 14ఆగష్టు
మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో సూపర్ బజార్ చౌరస్తా నుండి బీ.జోన్, రామాలయం వరకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ చేపట్టారు. సీనియర్ నాయకులు ఆరుముళ్ల పోశం జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఆరుమూళ్ళ పోశం మాట్లాడుతూ ఎందరో మహానుభావులు పోరాటాలు త్యాగాల వలన బ్రిటిష్ నుండి విముక్తి లభించి భారతదేశానికి స్వాతంత్రం రావడం జరిగింది అన్నారు. ఈ విజయోత్సవ సంబరాల్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 15న పింగళి వెంకయ్య చే రూపొందించుకున్న మువ్వన్నెల జెండాని ఎగరవేసి సంబరాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. కుల మతాల కతీతంగా జరుపుకునే ఏకైక పండుగ జెండా పండగ జాతీయ జెండా గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 10 రోజులపాటు అనేక కార్యక్రమాలు పిలుపునివ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సీనియర్ నాయకులు డీవీ దీక్షితులు బంగారి వేణుగోపాల్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ వైద్య శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి



కళాధర్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు సంతోష్ నాయక్ కట్ట ఈశ్వరచారీ ముద్దసాని శ్రీనివాస్ బద్రి సతీష్ లక్ష్మణ్ వేముల ప్రసాద్ స్వాతి దేవేందర్ సప్పిడి నరేష్ శనిగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరిపై ఆధారపడొద్దు.. ప్రత్యామ్నాయ పంటలే మేలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 14:-
రంగారెడ్డి జిల్లా:వాతావరణ పరిస్థితులు, వర్షపాతం అంచనాలు, నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని రైతులు ప్రస్తుత సాగు సీజన్‌లో పంటల ఎంపికపై ముందస్తు నిర్ణయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. ఈ నెల 15 తర్వాత వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న, నువ్వులు వంటి పంటలను నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో కూరగాయలు, ఆయిల్‌పామ్ సాగును కూడా వ్యవసాయ శాఖ సూచనల మేరకు చేపట్టవచ్చన్నారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యాన్ని పాటించడం ద్వారా వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో రైతులకు వర్షపాతం, నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటలపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. విత్తనాల ఎంపిక, విత్తే సమయం, నీటి వినియోగం, ఎరువుల వాడకంపై శాస్త్రీయ సూచనలు అందించాలని తెలిపారు.సెప్టెంబర్‌లో సాధారణం కంటే తక్కువ వర్షాలు నమోదయ్యే అవకాశం



ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ, వ్యవసాయ శాఖల సూచనలు పాటిస్తూ సాగు చేపట్టాలని, ముందస్తు ప్రణాళికతో పంట నష్టాలను తగ్గించుకోవాలని కలెక్టర్ కోరారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాచైతన్య యాత్ర

సీపీఐ పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజాచైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగాన్ని కాపాడాలని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సీపీఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 44 కార్మిక చట్టాలను పరిరక్షించాలని, రైతులకు నష్టం కలిగించే నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని కోరారు.దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ఉద్యోగాల భర్తీ చేపట్టాలని, కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన




హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. దేశ ప్రజల సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను నిలిపివేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు, వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్ల దేవరాజు, గ్రామపంచాయతీ జిల్లా కార్యదర్శి దుంద్రపెల్లి రవీందర్, మున్సిపల్ జిల్లా కార్యదర్శి పందుల మల్లేశం, ఆటో యూనియన్ నాయకులు వావిలాల శంకర్, దుర్గయ్య, ఎల్లయ్య, పందుగ చంద్రయ్య, ఎద్దండి బాలయ్య, ఈసరి దేవన్న, పరమేష్, మండేయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఎన్ రెడ్డి నగర్‌లో జాతీయ స్ఫూర్తిని చాటిన తిరంగా ర్యాలీ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 14:-
బీఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లో శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్‌లోని శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం జగన్మాత సేవలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మోళ్ళురి నవీన్



శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జాతీయ భావం ఉట్టిపడేలా నిర్వహించారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న నిర్వాహకులు, సభ్యులు జాతీయ జెండాలను చేతబూని దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్‌ఎంసీ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న తిరంగా ప్రచార కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని కోరారు.స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను చాటేలా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా యువతలో జాతీయ భావాన్ని పెంపొందించేందుకు తిరంగా ర్యాలీలు దోహదపడతాయని తెలిపారు.కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, శర్మ, మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, నరేష్ యాదవ్, మల్లయ్య, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ యువ నాయకుడి నిశ్చితార్థ వేడుకలో బంటి సందడి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 14:-
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, బంటి యూత్ ఫోర్స్ సభ్యుడు సాయి టోనీ నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయి టోనీని అభినందించి, నూతన జీవితంలో అడుగుపెడుతున్న ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కాబోయే దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు అందజేశారు. వేడుక సందర్భంగా సాయి టోనీ కుటుంబ సభ్యులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి ఫొటోలు దిగుతూ కార్యక్రమాన్ని సందడిగా మార్చారు. బీఆర్ఎస్ నాయకులు, యువత, యూత్ ఫోర్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిశ్చితార్థ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# వెల్‌స్పన్ ఇండస్ట్రీస్‌లో రోడ్డు భద్రతపై ట్రాఫిక్ పోలీసుల అవగాహన



హైదరాబాద్ స్టేట్ ప్రతినిధి ఆగస్టు 14:-
చేవెళ్ల: రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు, ముఖ్యంగా హెవీ వెహికల్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ డీసీపీ శివం ఉపాధ్యాయ్, ఐపీఎస్ సూచించారు. వెల్‌స్పన్ ఇండస్ట్రీస్‌లో శుక్రవారం హెవీ వాహనాల డ్రైవర్లు, కంపెనీ ఉద్యోగులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.వాహనం నడిపే సమయంలో డ్రైవర్లు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. వేగ నియంత్రణ, సీట్‌బెల్ట్ వినియోగం, సురక్షిత దూరం పాటించడం, వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండటం వంటి అంశాలపై వివరించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరుగుతుందని, అలాంటి చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడవద్దని హెచ్చరించారు. హెవీ వాహనాల బ్రేకులు, టైర్లు, లైట్లు తదితర భాగాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి వాహనాల ఫిట్‌నెస్‌ను నిర్ధారించుకోవాలని సూచించారు.నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై వీడియోలను ప్రదర్శించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు కుటుంబాల్లో విషాదాన్ని నింపడంతో పాటు ఆర్థికంగా కూడా తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఎక్కువసేపు వాహనం నడిపే డ్రైవర్లు తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ కె. చంద్రశేఖర్, షాబాద్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మారెడ్డి, చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. సతీష్, పోలీసు అధికారులు, వెల్‌స్పన్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ భర్గవ్ అభిరామ్, ప్రైమర్ ఎనర్జీస్ మేనేజర్ రవి, కంపెనీ ప్రతినిధులు, ఉద్యోగులు, డ్రైవర్లు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రమాద రహిత రవాణాకు సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
15 శనివారం ఆగస్టు 2026

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అన్విత్ పటేల్కు గోల్డ్ మెడల్



హైదరాబాద్, ఆగస్టు 14: జపాన్ కరాటే షోటోఖాన్ అకాడమి ఆధ్వర్యంలో బెంగళూర్ లో నిర్వహించిన 15వ జాతీయ స్థాయి షోటోఖాన్ కరాటే ఓపెన్ చాంపియన్ షిప్ పోటీల్లో బర్కత్ పుర లోని శ్రీ చైతన్య స్కూల్ 9వ తరగతి విద్యార్థి లక్కాకుల అన్విత్ పటేల్ పాల్గొని కుమితి విభాగంలో మొదటి బహుమతి (గోల్డ్ మెడల్), కటా విభాగంలో రెండవ బహుమతి (సిల్వర్ మెడల్) సాధించారు. అన్విత్ పటేల్ కాచిగూడ లోని జీవీఆర్ కరాటే అకాడమిలో మాస్టర్ డాక్టర్ జివిస్ గోపాల్ రెడ్డి వద్ద కరాటేలో శిక్షణ పొందుతున్నారు. జాతీయ స్థాయిలో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన అన్విత్ పటేల్ ను శుక్రవారం శ్రీచైతన్య స్కూల్ బర్కత్ పుర ప్రిన్సిపాల్ ఆకుల మాధవి దేవి అభినందించి సన్మానించారు. తమ స్కూల్ విద్యార్థి జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం తమ స్కూల్ కే గర్వకారణంగా ఉందని ఆమె అన్నారు. కార్యక్రమంలో స్కూల్ డీన్ గాయాత్రి, సి బ్యాచ్ ఇంచార్జ్ వెంకటేష్, టీచర్స్ పాల్గొన్నారు.

# మట్టి అక్రమ తరలింపుపై అధికారుల చర్యలు






హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 14:- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపేట్ శివారులో ప్రభుత్వ భూముల నుంచి రాత్రివేళల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్న ఘటనపై రెవెన్యూ అధికారులు స్పందించారు. సర్వే నంబర్లు 289, 257లో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు భారీగా మట్టి తవ్వి టిప్పర్లు, లారీల ద్వారా తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.గత పది రోజులుగా రాత్రి సమయాల్లో మట్టి తవ్వకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని రైతులు, గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా మట్టి తరలింపు కారణంగా ప్రభుత్వ భూముల్లో పెద్ద గోతులు ఏర్పడుతున్నాయని, దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంపై వారం రోజుల క్రితమే సమాచారం అందడంతో రెవెన్యూ అధికారులు సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి, భారీగా మట్టి తరలించినట్లు గుర్తించినట్లు తెలిపారు. ముందస్తుగానే స్థానిక పోలీసులకు లేఖ ద్వారా సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. గురువారం అర్ధరాత్రి మరోసారి గ్రామస్తుల నుంచి సమాచారం అందడంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్, జీపీఓ అధికారి అక్కడికి చేరుకుని అక్రమంగా మట్టి తరలిస్తున్న ఒక లారీని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.అక్రమ మైనింగ్పై మైనింగ్ అధికారుల సహకారంతో కేసులు నమోదు చేసి, ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అయితే రాత్రివేళల్లో మట్టి తరలింపు కొనసాగకుండా నిఘా పెంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కొల్లాపూర్ పాలిటెక్నిక్ కళాశాలకు 70 పోస్టుల మంజూరు : మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఇరిగి అశోక్

కొల్లాపూర్, ఆగస్టు 14: నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు దిశగా మరో కీలక అడుగు పడింది. ఈ కళాశాల సజావుగా సాగేందుకు వీలుగా వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 70 నూతన పోస్టులు మంజూరైనట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు తెలిపారు. కొల్లాపూర్ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమ సాంకేతిక విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా ఈ పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. నూతనంగా మంజూరైన 70 పోస్టులలో బోధన (టీచింగ్), బోధనేతర (నాన్-టీచింగ్) సిబ్బంది పోస్టులు ఉన్నాయని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడమే కాకుండా, కళాశాల నిర్వహణ మరింత సజావుగా సాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే అన్ని ప్రక్రియలు పూర్తి చేసి కళాశాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.కొల్లాపూర్ లో పాలిటెక్నిక్ కళాశాలకు పోస్టులు మంజూరు కావడం పట్ల స్థానిక విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత విద్యాభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావుకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ జెండా గౌరవాన్ని ప్రతి ఒక్కరూ చాటాలి: ప్రతాప రామకృష్ణ



వేములవాడ: బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా వేములవాడ గౌతమ్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందన్నారు.కుల, మత, జాతి భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భారత జాతీయ జెండాను గౌరవంగా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కూడా తెలంగాణకు వెంటనే విమోచనం లభించకపోవడం బాధాకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని కోరారు. యువతలో దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.

అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో వేములవాడ నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ కుమ్మరి శంకర్, కొండ్లెపు ముత్యం, వంగల శీను, మైలారం శ్రీను, సిరికొండ శ్రీనివాస్, రేగుల సంతోష్ బాబు, రేగుల శ్రీకాంత్, మామిళ్ల లక్ష్మీరాజ్యం, పిన్నింటి హనుమన్లు, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్, కటకం శ్రీనివాస్, వివేక్ రెడ్డి, డాక్టర్ వెంకన్న, నామాల శేఖర్, పల్లెపు లక్ష్మణ్, జగన్నాథం, శీను, సాయికృష్ణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ



హైదరాబాద్ ఎస్టేట్ 14ఆగష్టు

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో సూపర్ బజార్ చౌరస్తా నుండి బీ.జోన్, రామాలయం వరకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ చేపట్టారు. సీనియర్ నాయకులు ఆరుముళ్ల పోశం జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఆరుముళ్ళ పోశం మాట్లాడుతూ ఎందరో మహానుభావులు పోరాటాలు త్యాగాల వలన బ్రిటిష్ నుండి విముక్తి లభించి భారతదేశానికి స్వాతంత్రం రావడం జరిగింది అన్నారు. ఈ విజయోత్సవ సంబరాల్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 15న పింగళి వెంకయ్య చే రూపొందించుకున్న మువ్వన్నెల జెండాని ఎగరవేసి సంబరాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. కుల మతాల కతీతంగా జరుపుకునే ఏకైక పండుగ జెండా పండగ జాతీయ జెండా గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 10 రోజులపాటు అనేక కార్యక్రమాలు పిలుపునివ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సీనియర్ నాయకులు డీవీ దీక్షితులు బంగారి వేణుగోపాల్ జిల్లా కాన్సిల్ మెంబెర్ వైద్య శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కళాధర్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు సంతోష్ నాయక్ కట్ట ఈశ్వరచారీ ముద్దసాని శ్రీనివాస్ బద్రి సతీష్ లక్ష్మణ్ వేముల ప్రసాద్ స్వాతి దేవేందర్ సప్పిడి నరేష్ శనిగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మేము ప్రశ్నిస్తేనే నిర్మాణ అనుమతులు రద్దు చేస్తారా?

## .అక్రమ అనుమతులకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి: మాధవి రాజు




పత్రికా ప్రకటన

Date:12-08-2026

వేములవాడ మున్సిపాలిటి పరిధిలోని జగిత్యాల బస్స్టాండ్ గెజిట్ ప్రాంతం, సర్వే నంబర్ 853కు సంబంధించి చందుర్తి మరియు రాజన్న సిరిసిల్లకు చెందిన దరఖాస్తుదారులకు జారీ చేసిన రెండు అనుమతుల విషయమై, [illegible] క్రింది సమాచారాన్ని తెలియజేయడమైనది.

సంబంధిత రికార్డులను పరిశీలించినప్పుడు, దరఖాస్తుదారులు సమర్పించిన పత్రాల ఆధారంగా అనుమతులు జారీ చేయబడినప్పటికీ, వారు దరఖాస్తులో చూపించిన ప్రదేశం మరియు అనుమతి పొందిన ప్రదేశం పరస్పరం సరిపోలడం లేదని గుర్తించబడింది.

కావున, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ జారీ చేసిన మెమో నం. 7773/Plg.III/2022, తేది 08-12-2022లోని మార్గదర్శకాల ప్రకారం, దరఖాస్తుదారులు తమ వివరణను సమర్పించవలసిందిగా షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది. అయితే, నిర్ణీత గడువులోగా దరఖాస్తుదారుల నుండి ఎటువంటి సమాధానం అందలేదు.

అందువల్ల, దయచేసి ఈ విషయాన్ని గమనించగలరు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్ 176(9) ప్రకారం, సంబంధిత అనుమతులను 12-08-2026న రద్దు చేయడం జరిగింది. అనుమతుల కోసం చెల్లించిన రుసుమును మున్సిపాలిటి ఖాతాలో నిలుపుదల చేయడం జరిగింది. ఈ చర్యలో మరెవరైనా [illegible] ప్రమేయం లేదని గమనించగలరు. ప్రదేశ వివరాలు మరియు జగిత్యాల బస్స్టాండ్ గెజిట్ వివరాల్లో ఉన్న తప్పుడు ప్రాతినిధ్యం, వ్యత్యాసం కారణంగానే ఈ చర్య తీసుకోవాల్సి వచ్చింది.

ప్రజలు ఈ విషయాన్ని గమనించి, భవిష్యత్తులో అనుమతుల కోసం సమర్పించే పత్రాలు మరియు ప్రదేశ వివరాలు పూర్తిగా సరైనవిగా ఉండేలా సహకరించవలసిందిగా కోరడమైనది.

కమిషనర్
వేములవాడ మున్సిపాలిటి

నిషేధిత ప్రాంతంలో మంజూరు చేసిన నిర్మాణ అనుమతులను రద్దు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే అక్రమ అనుమతులకు కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు.శుక్రవారం మీడియాతో మాట్లాడిన మాధవి రాజు.. "మేము ప్రశ్నిస్తేనే అనుమతులు రద్దు చేస్తారా? ప్రశ్నించకపోతే అక్రమాలను కొనసాగిస్తారా?" అని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. వేములవాడ మున్సిపాలిటీలో అక్రమ అనుమతులపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.జగిత్యాల బస్టాండ్ నిర్మాణం కోసం గత ప్రభుత్వం 20 ఎకరాల 20 గుంటల స్థలాన్ని గెజిట్ చేసి నిషేధిత ప్రాంతంగా ప్రకటించినప్పటికీ, అక్కడ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దీనిపై ఆగస్టు 3న ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయగా, ఆగస్టు 12న ఉన్నతాధికారులు సంబంధిత అనుమతులను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.కేవలం అనుమతులు రద్దు చేయడం కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు మంజూరు చేసిన అధికారులపై మున్సిపల్ చట్టం-2019 ప్రకారం కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జగిత్యాల బస్టాండ్ గెజిట్ జారీ చేసి తొమ్మిదేళ్లు గడుస్తున్నా భూ యజమానులకు నష్టపరిహారం అందక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకుంటే భూ యజమానులకు త్వరగా, తగిన నష్టపరిహారం చెల్లించాలని, లేకపోతే గెజిట్ నోటిఫికేషన్ను రద్దు చేసి భూ యజమానులకు న్యాయం చేయాలని కోరారు.స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ అంశంపై స్పందించి భూ యజమానులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.మున్సిపాలిటీలో మరిన్ని అక్రమ అనుమతుల వ్యవహారాలు ఉన్నాయని, వాటిని ఆధారాలతో సహా త్వరలో వెలుగులోకి తీసుకువస్తామని మాధవి రాజు తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాధితుల పక్షాన ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# భక్తి శ్రద్దలతో శ్రావణమాస బోనాలను సమర్పించిన భక్తులు



హైదరాబాద్ ఎస్టేట్ 14 ఆగష్టు

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ ఆర్కే వన్ మార్కెట్ ఏరియాలో స్వయంభుగా వెలసిన దుర్గాదేవి ఆలయం వద్దకు ఈరోజు ఆర్కే వన్ ఏరియా భక్తులు శ్రావణమాస బోనాలను డప్పు చప్పులతో శివసత్తుల ఆటపాటలతో దుర్గాదేవికి బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి వార్డ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత సంవత్సరం పుట్టలో వెలసిన దుర్గాదేవి విగ్రహం వద్ద ఆలయ నిర్మాణ పనులు దాతల సహాయంతో నిర్వహిస్తున్నామని ప్రతి శ్రావణమాసంలో మొదటి వారం బోనాలను అమ్మవారికి భక్తి శ్రద్ధలతో సమర్పిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్ గౌడ్, కట్కూరి శ్రీనివాస్, బాపన్న, సత్తన్న, బి. రమేష్, సుధాకర్, తిరుపతి రమణ, విలాస్, పూజారి సాయినాథ్, పిల్లి సతీష్, ఆశనవేని సత్యనారాయన, కమిటీ సభ్యులు, మహిళలు. ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్లు వీనంక శ్రీనివాస్, ఆర్నె సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పోలీస్ కోచింగ్కు భారీ స్పందన

**- ఆగస్టు 20 నుంచి శిక్షణ.. స్టడీ మెటీరియల్ సైతం ఉచితం**

**- టిఆర్ఎస్ లీడర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, బిర్లా విద్యాసంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు**




హనుమకొండ, ఆగస్టు 14

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్ను పురస్కరించుకుని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించేందుకు తెలంగాణ రక్షణ సేన చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటికే వంద మందికి పైగా అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, బిర్లా విద్యాసంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు తెలిపారు. శనివారం హనుమకొండలోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ ఉచిత కోచింగ్కు సంబంధించిన దరఖాస్తు ఫారాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు, పాత్ఫైండర్ ఎంట్రెన్స్ కాలేజ్ సహకారంతో హనుమకొండ కొత్త బస్టాండ్ సమీపంలోని కళాశాల ప్రాంగణంలో ఈ నెల 20వ తేదీ నుంచి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు గ్రేటర్ వరంగల్ పరిధిలోని అన్ని డివిజన్లకు చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సబ్జెక్టు నిపుణులతో నాణ్యమైన శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. ఉద్యోగార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం ప్రత్యేక బ్యాచ్లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులకు సమీపంలోని ప్రైవేట్ హాస్టళ్లలో వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కోచింగ్తో పాటు పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ను కూడా పూర్తిగా ఉచితంగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన నిరుద్యోగ యువత, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన, గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వెంకటేశ్వర్ రావు పిలుపునిచ్చారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి స్థిరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలనే లక్ష్యంతోనే తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి చిలక ప్రవీణ్, నాయకురాలు జ్యోతి రెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగుతున్న రైతు దీక్ష

## హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

చిట్యాల మండల కేంద్రంలో చింతకుంట రామయ్య పల్లి గ్రామ రైతు ఆబ్బెంగుల రాజయ్య ఎమ్మెల్యే రావాలి నా గోడు వినాలి అంటూ చేపట్టిన దీక్ష రెండో రోజు కూడా కొనసాగుతుంది.

13సంవత్సరాల క్రితం భూమి కొనుగోలు చేసి, మొఖాపై ఉండి సాగు చేసుకుంటుంటే, ఇప్పుడు వచ్చి మీూా మావాడే, అధికారం మాదే అంటూ, ఈ భూమి నాదే అంటూ దౌర్జన్యంగా భూమి దున్నినారు, పంట పీకినారు, బహిరంగగానే చంపుతాం అంటున్నారు. ప్రశాంతంగా బతకనివ్వట్లేదు.నా తరుపున సాక్ష్యం చెప్పడానికి ముందుకు వచ్చిన, నాకు అండగా నిలిచిన వారి కుటుంబాలపై కూడా దాడి చేస్తున్నారు, వారి కుటుంబ మహిళలను ఇష్టారీతినా తిడుతూ, దాడులు చేస్తున్నారు.

ఈ విషయం పై పోలీస్ లకు ఫిర్యాదు చేస్తే మీూా తన అనుచరులపై కేసులు పెట్టవద్దన్నడని కేసులు నమోదు చెయ్యట్లేదు, వారి ఆరాచకాలను నియంత్రించడం లేదు.అసలు పట్టించుకోవడం లేదు.నేరాలు చేస్తున్న మీూా అనుచరులనే గారాభం చేస్తూ, గౌరవిస్తున్నారు.

మొదటి రోజు చిట్యాల మండల కేంద్రానికి వచ్చిన కూడా తన గోడు వినకపోవడం రైతుల దురదృష్టం అని అంటూ రెండో రోజు కూడా ఆ రైతుఆబ్బెంగుల రాజయ్య చిట్యాల మండలం కేంద్రం లో ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, అ ఫ్లెక్సీ లో ఎమ్మెల్యే గారికి ఒక విన్నపం చేస్తూ ఎమ్మెల్యే రావాలి తన గోడు వినాలి అంటూ దీక్ష/నిరసనకు కూర్చున్నాడు.

మీూా గారు వచ్చి తన గోడు వినే వరకు లేదా జిల్లా ఎస్పీ గారు స్పందించి చిట్యాల పరిధిలో పోలీసు వ్యవస్థను సంస్కరించి మా పట్ల నేరాలను చేస్తున్న వ్యక్తుల చర్యలు నియంత్రించే వరకు ఈ దీక్షను కొనసాగిస్తామని తెలియజేస్తున్నాము



# రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి అంబేద్కర్ గారి ఫోటోను కొత్త కరెన్సీ నోట్ల పై ముద్రించాలి

### అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత AYS రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య డిమాండ్

**దేశం కోసం ప్రజల కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసి భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఫోటోను కేంద్ర ప్రభుత్వం ముద్రించే కొత్త కరెన్సీ నోట్లపై అంబేద్కర్ గారి ఫోటోను ముద్రించాలని అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.**

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

శుక్రవారం రోజున చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకుడు గురుకుంట్ల కిరణ్ తో కలిసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడారు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం ద్వారా నాటి నుంచి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాల కొనసాగించడమే కాకుండా దేశవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో హక్కులు రిజర్వేషన్లు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మహనీయుడన్నారు. దేశం కోసం ప్రజల భవిష్యత్తు కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసి భవిష్యత్ తరాల బాటలు వేశారని దళితుల బానిసత్వం నుండి విముక్తులను చేసిన గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్క జీవో ప్రతి ఒక్క కార్యక్రమం దేశవ్యాప్తంగా రాజ్యాంగానికి అనుగుణంగా అమలవుతున్నందున ఆ మహనీయుని ఫోటోను ముద్రించకపోవడం సిగ్గుచేటు అన్నారు . దేశం లోని అన్ని కులాల ప్రజలకు రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగాలు చట్టసభలో ఎమ్మెల్యేలు మంత్రులు అయ్యారని మహిళలకు సమాన హక్కులు కల్పించబడ్డాయని ఆ మహనీయుడే లేకపోతే మనం ఏమైపోయే వాళ్ళమో అన్నారు. . రాజ్యాంగం వలన దేశం లోని అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందని కొత్త కరెన్సీ నోట్లపై అంబేద్కర్ పోటో ముద్రించాలని లేని యెడల దేశ వ్యాప్తంగా దళిత ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ బహుజనులంత ఏకమై ఆందోళన చేపడతామన్నారు.



# అతిగా యాంటీ బయోటిక్స్ వాడొద్దు..

### - డాక్టర్ హోమియోపతిక్ ఆధ్వర్యంలోఎల్బీనగర్‌లో అవగాహన సదస్సు
### - యాంటీ బయోటిక్ మందులు వాడడం ఫ్యాషన్ కాదు
### - డా. ఎ.ఎం. రెడ్డి హెచ్చరిక

హైదరాబాద్ ఎస్టేట్ ఎల్బీనగర్ ప్రతినిధి 14: యాంటీబయాటిక్స్ విచ్చలవిడి వాడకం వల్ల వచ్చే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎల్బీనగర్‌లో వైద్య నిపుణుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డా. ఎ.ఎం. రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పలు కీలక విషయాలు తెలియజేశారు.

సదస్సులో డా. ఎ.ఎం. రెడ్డి మాట్లాడుతూ, "యాంటీబయాటిక్స్ అనేవి ఫ్యాషన్ మందులు కావు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా వాడడం, స్వీయ వైద్యం చేయడం చాలా ప్రమాదకరమని స్పష్టం చేశారు.వైరల్ జ్వరాలకు, జలుబు, దగ్గు, ఫ్లూ లాంటి వైరల్ ఇన్ఫెక్షన్లకు యాంటీబయాటిక్స్ పనిచేయవు. అయినా ప్రజలు మాత్రలు వేసుకోవడం వల్ల రెసిస్టెన్స్ వస్తోందన్నారు. ఏ వ్యాధికైనా డాక్టర్ వ్రాసిన మందులు లక్షణాలు తగ్గగానే మధ్యలో ఆపేయడం వల్ల బ్యాక్టీరియా మరింత బలపడి, తర్వాత ఏ యాంటీబయాటిక్ పనిచేయని పరిస్థితి ఏర్పడుతుందనన్నారు. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా లక్షల మంది చనిపోతున్నారని,. 2050 నాటికి ఈ సంఖ్య 1 కోటికి చేరే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌ను అరికట్టేందుకు రాష్ట్ర స్థాయి యాక్షన్ ప్లాన్‌ను రూపొందించిందని దీంతో తెలంగాణ రాష్ట్రం దేశంలో ఎ ఎం అర్ ప్లాన్ ఉన్న 7వ రాష్ట్రంగా నిలిచింది. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ కూడా ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ అమ్మే మెడికల్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ఈ సదస్సుకు స్థానిక వైద్యులు, ఫార్మసిస్టులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై యాంటీబయాటిక్స్ సరైన వాడకంపై ప్రతిజ్ఞ చేశారు.



# పట్నంలో న్యాయవాదుల ఘన తిరంగా ర్యాలీ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 14:- ఇబ్రహీంపట్నం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నంలో న్యాయవాదులు ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం, న్యాయవాది పరిషత్ రంగారెడ్డి జిల్లా యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కోర్టు ప్రాంగణం నుంచి ప్రారంభమైన ర్యాలీలో న్యాయవాదులు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా పెంపొందించాలనే ఉద్దేశంతో ర్యాలీ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆకుల భిక్షపతి, శ్రీనివాస్ యాదవ్, గణేష్, ప్రవీణ్, న్యాయవాది పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దం వెంకటేశం, ఆరిగే శ్రీనివాస్ కుమార్‌తో పాటు పలువురు సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



హైదరాబాద్ స్టేట్ ప్రతినిధి దేవరకొండ

పీఏ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్ల రవిశిరీష దంపతుల కుమార్తె కీర్తన, కుమారుడు భరత్ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం చిలుకమర్రి ప్రేమ్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రవిశిరీష దంపతులను అభినందించి, చిన్నారులు కీర్తనభరత్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 14:- ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడంతో పాటు, పట్టణాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధికారులను ఆదేశించారు. తొర్రూరులోని క్యాంపు కార్యాలయంలో ఆదిభట్ల సర్కిల్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన పట్టణాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కాలనీల్లో ప్రతిరోజూ చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని, తాగునీటి సరఫరాలో అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీలు, నాలాల్లో పూడికతీత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. దెబ్బతిన్న రహదారులు, గుంతలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, పనిచేయని వీధి దీపాలను వెంటనే బాగు చేయాలని సూచించారు.ప్రభుత్వ భూముల ఆక్రమణలను అడ్డుకుని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో ఆదిభట్ల, తుర్కయంజాల్ జోనల్ డీసీ సత్యనారాయణరెడ్డి, ఇబ్రహీంపట్నం కమిషనర్ సుదర్శన్, టీపీవోలు, టీపీఎస్‌లు, పారిశుద్ధ్య విభాగం ఇన్‌స్పెక్టర్ వనజ, వార్డు అధికారులు, ఏఈలు, డీఈలు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఏడపల్లి అనిల్ ఎన్నిక



హైదరాబాద్ ఈ స్టేట్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి వేములవాడ

వేములవాడ రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎన్నికైన ఏడపల్లి అనిల్కు చెక్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. అలాగే చెక్కపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఏడపల్లి నాగరాజును కూడా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏజీపీ బొడ్డు ప్రశాంత్, గ్రామ ఉపసర్పంచ్ కాదాస్ అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రొమాల జగదీశ్వర్, తలారి సురేష్, గ్రామ మాజీ ఉపసర్పంచ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఏడపల్లి నర్సయ్య, ఏడపల్లి గంగరాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఎస్-6 వాహనాలపై మెకానిక్‌లకు శిక్షణ



హనుమకొండ, ఆగస్టు 14 హైదరాబాద్ ఎస్టేట్:

అలంకార్ చౌక్‌లోని శారద ఎంటర్‌ప్రైజెస్‌లో హీరో బీఎస్-6 వాహనాల సాంకేతిక అంశాలపై మెకానిక్‌లకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బీఎస్-6 వాహనాల్లోని సాంకేతిక మార్పులు, ఇంజిన్ పనితీరు, సర్వీసింగ్ విధానాలు, నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా వివరించారు. వాహనాల్లో తలెత్తే సాంకేతిక సమస్యలను గుర్తించడం, లోపాలను నిర్ధారించడం, నిర్దేశిత పద్ధతిలో సర్వీసింగ్ చేయడం వంటి అంశాలపై మెకానిక్‌లకు అవగాహన కల్పించారు. మారుతున్న వాహన సాంకేతికతకు అనుగుణంగా మెకానిక్‌లు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. వాహనాల పనితీరు, భద్రత, నిర్వహణ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని సర్వీసింగ్ చేపట్టే విధానాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో లక్కాకుల రాజు, దొంతు లక్ష్మణ్, ఎండీ హాసన్, ఇనుముల వీరన్న, సోమ సురేష్, లక్కాకుల కుమార్, లక్కాకుల శ్రీనివాస్, చోటు, అలీ, రంజిత్, కిరణ్‌కుమార్, రాజేష్ తదితర మెకానిక్‌లు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
# హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
15 శనివారం ఆగస్టు 2026

## స్వాతంత్ర్య వేడుకల వేళ..
## ఇబ్రహీంపట్నంలో పోలీసుల హైఅలర్ట్





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 14:-
ఇబ్రహీంపట్నం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్, ఇబ్రహీంపట్నం ఏసీపీ ఆదేశాల మేరకు పట్టణంలోని రద్దీ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, బస్టాండ్ పరిసరాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, వాహనాలపై నిశితంగా పరిశీలన చేపట్టారు.
ఇబ్రహీంపట్నం కొత్త బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. బస్టాండ్ ఆవరణతో పాటు ప్రయాణికులు వేచి ఉండే ప్రాంతాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించి అనుమానాస్పద వస్తువుల కోసం పరిసరాలను పరిశీలించారు. బస్టాండ్‌కు వచ్చి వెళ్లే వాహనాల కదలికలను కూడా పోలీసులు నిశితంగా గమనించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, రద్దీ ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. పోలీసుల తనిఖీలకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామకృష్ణతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖర్గే సభ అనంతరం రామ్‌లీలా మైదానం శుద్ధీకరణపై సమగ్ర విచారణ జరపాలి
## దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలకు తావివ్వకూడదు
## : డా. పిట్టా వరప్రసాద్

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి విజయవాడ, ఆగస్టు 14, 2026:
ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న సభ అనంతరం అదే ప్రదేశంలో హవన్ నిర్వహించి, గంగాజలంతో "శుద్ధీకరణ" కార్యక్రమం నిర్వహించిన ఘటనపై సమగ్ర విచారణ జరపాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేడ్కర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. పిట్టా వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఖర్గే సభ అనంతరం కొందరు వ్యక్తులు రామ్‌లీలా మైదానంలో శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు వార్తలు, వీడియోలు వెలుగులోకి వచ్చాయని ఆయన తెలిపారు. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ కుల వివక్ష, అంటరానితనం కోణంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిందని పేర్కొన్నారు. "ఒక ప్రజాప్రతినిధి లేదా రాజకీయ నాయకుడు ఒక ప్రదేశంలో సభ నిర్వహించిన తరువాత ఆ ప్రదేశాన్ని శుద్ధి చేయాల్సిన అవసరం ఏమిటి? అందుకు కారణం ఏమిటి? శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించిన వ్యక్తులు ఎవరు? వారికి ఏ సంస్థలతో సంబంధాలు ఉన్నాయి?" అనే ప్రశ్నలకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డా. వరప్రసాద్ కోరారు. అయితే ఈ ఘటన వెనుక ఖచ్చితమైన ఉద్దేశం ఏమిటో అధికారిక దర్యాప్తు ద్వారా నిర్ధారించాల్సి ఉందని ఆయన అన్నారు. శుద్ధీకరణ చేసిన సంస్థకు బీజేపీతో ప్రత్యక్ష అధికారిక సంబంధం ఉందనే ఆరోపణలు వచ్చినప్పటికీ, బీజేపీ ఆ సంబంధాన్ని ఖండించిందని, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా ఈ ఘటనను ఖండించి విచారణకు హామీ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. "బీజేపీకి సంబంధం ఉందా లేదా అన్నది దర్యాప్తులో తేలాలి. కానీ దళిత నాయకుడి సభ జరిగిన ప్రదేశాన్ని అనంతరం శుద్ధి చేయడం నిజమైతే, అది సమాజంలో తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. కులం, మతం, జన్మ ఆధారంగా ఎవరినైనా అపవిత్రులుగా భావించే ఆలోచన భారత రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం" అని డా. వరప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం పోరాడారని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 అంటరానితనాన్ని స్పష్టంగా నిషేధించిందని ఆయన గుర్తుచేశారు. రాజకీయ భేదాలు ఉండవచ్చు, సిద్ధాంతపరమైన విభేదాలు ఉండవచ్చు. కానీ ఒక వ్యక్తి కులం లేదా సామాజిక నేపథ్యం ఆధారంగా ఆయన హాజరైన ప్రదేశాన్ని "శుద్ధి" చేయడం వంటి చర్యలకు సమాజంలో స్థానం ఉండకూడదని ఆయన అన్నారు.
డా. పిట్టా వరప్రసాద్ డిమాండ్లు:
1. హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో జరిగిన శుద్ధీకరణ కార్యక్రమంపై సమగ్ర పోలీసు విచారణ జరపాలి.
2. కార్యక్రమం నిర్వహించిన వ్యక్తులు, సంస్థ వివరాలను అధికారికంగా వెల్లడించాలి.
3. ఈ ఘటనకు కుల వివక్ష లేదా అంటరానితనం ఉద్దేశం ఉందా అనే అంశాన్ని విచారణలో నిర్ధారించాలి.
4. చట్టాన్ని ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
5. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.

"ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థిని విమర్శించవచ్చు కానీ ఆయనను కులం ఆధారంగా అవమానించే హక్కు ఎవరికీ లేదు. దళితుల ఆత్మగౌరవం, సమానత్వం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేడ్కర్) నిరంతరం పోరాడుతుంది" అని డా. పిట్టా వరప్రసాద్ స్పష్టం చేశారు.
డా. పిట్టా వరప్రసాద్
రాష్ట్ర అధ్యక్షులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేడ్కర్), ఆంధ్రప్రదేశ్

# ముఖ్యమంత్రి గారికి బహిరంగ లేఖ

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రద్దు చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలను తక్షణం పునరుద్ధరించాలి

గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,

విషయం: 20192024 మధ్య గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రద్దు/నిలిపివేయబడిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలన్నింటినీ తక్షణం పునరుద్ధరించి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి.

గౌరవనీయ ముఖ్యమంత్రి గారికి నమస్కారం.

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ తరుణంలో, ఆంధ్రప్రదేశ్‌లోని పేద దళిత, గిరిజన కుటుంబాల తరపున ఈ బహిరంగ లేఖను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

20192024 మధ్య అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో ఎస్సీ, ఎస్టీ, పేద విద్యార్థులు, నిరుద్యోగ యువత, మహిళలు, పారిశ్రామికవేత్తలు మరియు అణగారిన వర్గాల ఆర్థిక, విద్యా అభివృద్ధికి ఉపయోగపడుతున్న అనేక సంక్షేమ పథకాలు రద్దు చేయబడ్డాయని లేదా నిలిపివేయబడ్డాయని ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో తీవ్ర ఆవేదన ఉంది.

ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న మీరు, తెలుగుదేశం పార్టీ తరపున ప్రజలకు అనేక హామీలు ఇచ్చారు. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్ధరిస్తామని ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చారు.

ఆ హామీని నమ్మి ఎస్సీ, ఎస్టీ మరియు పేద వర్గాల ప్రజలు మీ కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారు.

అయితే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటుతున్నప్పటికీ, గత ప్రభుత్వం రద్దు చేసిన/నిలిపివేసిన అనేక ఎస్సీ సంక్షేమ పథకాలు నేటికీ పూర్తిస్థాయిలో పునరుద్ధరించబడలేదు.

ఇది కేవలం ఒక రాజకీయ హామీ అమలు కాకపోవడం కాదు. వేలాది మంది పేద విద్యార్థులు, నిరుద్యోగ యువత, దళిత కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడిన అంశం.

ముఖ్యమంత్రి గారూ మీ హామీని నిలబెట్టుకోండి

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయడం ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనం.

అందువల్ల మీరు గతంలో ఇచ్చిన హామీ మేరకు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 20192024 మధ్య రద్దు/నిలిపివేయబడిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలన్నింటినీ గుర్తించి, వాటిని తక్షణం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాము.

ముఖ్యంగా పునరుద్ధరించాల్సిన పథకాలు

1. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం.

2. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం.

3. ాూా స్టడీ సర్కిల్స్.

4. ాజ/ూు విద్యార్థులకు ఉన్నత విద్య, ా+ విద్య కోసం అందించే స్కాలర్‌షిప్‌లు.

5. భూమి కొనుగోలు పథకం.

6. బుక్ బ్యాంక్ పథకం.

7. కులాంతర వివాహ ప్రోత్సాహక పథకం.

8. ాజ/ూు యువతకు స్వయం ఉపాధి, పారిశ్రామిక రుణాలు, సబ్సిడీ పథకాలు.

9. ాజ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయ పథకాలు.

10. చీూఖీణజచీూఖఖీణజ రుణ పథకాలు.

11. ాజ/ూు విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం కాంపిటీటివ్ పరీక్షల కోచింగ్ మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు.

12. గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యార్థులకు అందాల్సిన ప్రత్యేక సదుపాయాలు.

13. ాజ/ూు యువ పారిశ్రామికవేత్తలకు రుణాలు, సబ్సిడీలు.

14. SC/ST కాలనీలలో మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు.

15. SC Sub`Plan నిధులను పూర్తిస్థాయిలో వినియోగించే విధానం.

16. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, యువతకు సంబంధించిన ఇతర విద్యా, ఉపాధి, ఆర్థిక సాధికారత పథకాలన్నింటినీ పునరుద్ధరించాలి.

మాట నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

ముఖ్యమంత్రి గారూ,

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు కేవలం ఎన్నికల ప్రచారంలో చెప్పే మాటలు కావు. అవి ప్రజలతో చేసుకున్న రాజకీయ మరియు నైతిక ఒప్పందం.

20192024 మధ్య రద్దు చేసిన పథకాలను పునరుద్ధరిస్తామని మీరు ఇచ్చిన హామీని నమ్మి ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు మీ ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు.

అందువల్ల ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆ వర్గాల ప్రజలకు మీరు ఒక స్పష్టమైన సందేశం ఇవ్వాలి.

"గత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తాం" అని మీరు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి.

మా ప్రధాన డిమాండ్లు

1. 20192024 మధ్య రద్దు/నిలిపివేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలపై ప్రభుత్వం సమగ్ర జాబితాను విడుదల చేయాలి.

2. రద్దు చేసిన ప్రతి పథకాన్ని సమీక్షించి, సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించాలి.

3. పునరుద్ధరించిన పథకాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.

4. ాజ ాబఎ-ూశ్రీఖఅ నిధులను దారి మళ్లించకుండా, ఎస్సీ జనాభా నిష్పత్తికి అనుగుణంగా ఖర్చు చేయాలి.

5. గతంలో పథకాలు నిలిచిపోవడం వల్ల నష్టపోయిన అర్హులైన విద్యార్థులు, యువత, పేద కుటుంబాలను గుర్తించి వారికి న్యాయం చేయాలి.

6. సంక్షేమ పథకాల అమలుకు కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం ప్రకటించాలి.

7. ముఖ్యమంత్రి స్వయంగా ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు పథకాల పునరుద్ధరణపై శ్వేతపత్రం విడుదల చేయాలి.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒక ప్రశ్న

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవుతున్నా, ఒక పేద దళిత విద్యార్థి ఉన్నత విద్య కోసం ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడాల్సి వస్తే, ఒక దళిత యువకుడు స్వయం ఉపాధి కోసం రుణం కోసం తిరగాల్సి వస్తే, ఒక పేద దళిత కుటుంబం భూమి కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయించాల్సి వస్తే ఆ కుటుంబానికి స్వాతంత్ర్యం యొక్క నిజమైన ఫలితం ఎప్పుడు అందుతుంది?

సామాజిక న్యాయం అంటే కేవలం ప్రసంగాల్లో చెప్పే మాట కాదు.

విద్యలో అవకాశం, ఉపాధిలో అవకాశం, ఆర్థికంగా ఎదగడానికి అవకాశం, గౌరవంగా జీవించే అవకాశం కల్పించడమే నిజమైన సామాజిక న్యాయం.
కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మీరు గతంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 20192024 మధ్య రద్దు చేసిన/నిలిపివేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలన్నింటినీ తక్షణం పునరుద్ధరించాలని కోరుతున్నాను.
80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇది ఎస్సీ, ఎస్టీ మరియు పేద వర్గాల ప్రజలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన నిజమైన స్వాతంత్ర్య కానుకగా నిలవాలి.

"హామీ ఇచ్చారు ప్రజలు నమ్మారు ఇప్పుడు హామీని అమలు చేయాలి."

ఇట్లు,

డా. పిట్టా వరప్రసాద్
రాష్ట్ర అధ్యక్షులు
రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్)
ఆంధ్రప్రదేశ్

తేదీ: 14-08-2026
స్థలం: ఆంధ్రప్రదేశ్

## శ్రీనివాస్‌రావుకు వినయ్‌భాస్కర్ నివాళి
### పార్థివదేహానికి పుష్పాంజలి..
### కేటీఆర్, హరీశ్‌రావుతో కలిసి అంత్యక్రియలకు హాజరు

హైదరాబాద్, ఆగష్టు 14 హైదరాబాద్ ఎస్టేట్:
బీఆర్ఎస్ నేత జోగినిపల్లి శ్రీనివాస్‌రావు మృతికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ సంతాపం తెలిపారు. హైదరాబాద్‌లోని శ్రీనివాస్‌రావు నివాసానికి వెళ్లిన ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. శ్రీనివాస్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన వినయ్‌భాస్కర్.. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావుతో కలిసి శ్రీనివాస్‌రావు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



## మొబైల్ వ్యసనం ఎంతటి ప్రమాదానికి దారితీస్తుందో షకీలా అనుభవం!

రోజంతా మొబైల్ ఫోన్ వాడటం, మంచంపై తప్పుడు భంగిమలో పడుకుని గంటల తరబడి గేమ్స్ ఆడటం, రీల్స్ చూడటం వల్ల తీవ్రమైన మెడ నరాల సమస్యకు గురయ్యానని.. చివరకు అత్యవసరంగా మెడ శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చిందని, చికిత్స కోసం దాదాపు రూ.3 లక్షలు ఖర్చయ్యాయని చెప్పిన షకీలాప్రస్తుతం మంచం దిగడం, స్వయంగా తినడం వంటి పనులకు కూడా ఇతరుల సహాయం అవసరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్క్రీన్ టైమ్ తగ్గించుకోండి.. ఫోన్ కోసం ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దు అంటూ షకీలా హెచ్చరించారు



# జాతీయ జెండాతో సైకిల్ ర్యాలీ

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పబ్లిక్ గార్డెన్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ

హనుమకొండ, ఆగస్టు 14 హైదరాబాద్ ఎస్టేట్: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండా ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి నేతృత్వంలో పబ్లిక్ గార్డెన్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని సైకిళ్లపై సాగిన ర్యాలీలో వాకర్స్, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15న ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తూ ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగస్వాములు కావాలని కోరారు. దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ ఐక్యత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పి. అనంత్‌కుమార్, శేఖర్‌గౌడ్, జనార్దన్, వేణు, సత్యనారాయణ, రాంబాబు, రవి, సురేందర్, సామాజికవేత్త పి.వి. మదన్‌మోహన్, పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులు, యోగా సభ్యులు శ్రీనివాస్, నరహరి,



అనురాధ, దివ్య, తిరుమల, మాలతి, సీనియర్ సిటిజన్లు, వాకర్స్ పాల్గొన్నారు.

# నికితసాయిని ఆశీర్వదించిన మడే పూర్ణిమ

## నిశ్చితార్థ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు

హనుమకొండ, ఆగస్టు 14 హైదరాబాద్ ఎస్టేట్: ములుగు జిల్లా మంగపేట మండలం కొత్త చీపురుదుబ్బ గ్రామానికి చెందిన ఆదివాసీ జాతీయ నాయకుడు మంకిడి బుచ్చయ్య కుమార్తె డాక్టర్ నికిత, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరుకు చెందిన ఆత్రం సుగుణభుజంగరావు దంపతుల కుమారుడు సాయి నిశ్చితార్థ వేడుక హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. కార్యక్రమానికి ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నికితసాయిలను మడే పూర్ణిమ ఆశీర్వదించి, ఇరువురి తల్లిదండ్రులను అభినందించారు. నూతన జీవితంలోకి అడుగుపెడుతున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీ హక్కుల సాధన కోసం మంకిడి బుచ్చయ్య చేసిన కృషిని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. తన కుమార్తెను వైద్యురాలిగా తీర్చిదిద్ది సమాజానికి సేవ చేసేలా ప్రోత్సహించడం అభినందనీయమన్నారుకార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలతో పాటు ఎస్సీ, ఎస్టీ టీచర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ బిక్షపతి, ఎస్పీడీసీఎల్ డీఈ ఎట్టి వెంకన్న, మాజీ సర్పంచ్ ఎట్టి పాపారావు, ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టు రిటైర్డ్ ఏవో పిన్న కుమారస్వామి, ఆదివాసీ జాతీయ నాయకుడు



పోదాం కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే చేయూత పెన్షన్లు

## దళారులకు తావులేదు.. ఈ నెల 31లోగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలి

గీసుకొండ, ఆగస్టు 14 హైదరాబాద్ ఎస్టేట్: చేయూత పెన్షన్లలో నిజమైన అర్హులకే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ ఆదేశించారు. అర్హుల గుర్తింపు, దరఖాస్తుల పరిశీలనలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలని, ఎలాంటి అక్రమాలకు అవకాశం ఇవ్వొద్దని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్ కోసం ప్రజలు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదని, దరఖాస్తులను గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే సమర్పించాలని తెలిపారు. అర్హతలను పరిశీలించి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఆదేశించారు. పెన్షన్లు ఇప్పిస్తామంటూ దళారులు ప్రజలను మోసం చేసే అవకాశం లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దళారులను ఆశ్రయించి ప్రజలు నష్టపోవద్దని, ఏదైనా సందేహం ఉంటే నేరుగా పంచాయతీ అధికారులను సంప్రదించాలని కోరారు. దళారుల ప్రమేయం ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, డయాలసిస్ రోగులు, కల్లుగీత కార్మికులు, ఫైలేరియా బాధితులు, దివ్యాంగుల విభాగాల్లో అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి ఈ నెల 31వ తేదీలోగా తుది జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. అర్హత ఉన్నవారు సాంకేతిక లేదా ఇతర



కారణాలతో నష్టపోకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గీసుకొండ ఎంపీడీఓ వెన్నె కృష్ణవేణి, సూపరింటెండెంట్ కమలాకర్, సర్పంచులు రడం భరత్‌కుమార్, వజ్ర రాజు, వీరన్న, వీరేందర్, సుభాష్, రాఘవేంద్ర, వనిత, స్వప్న, యమున, జ్యోతి, అర్పిత, దివ్యభారతి, అమృత, కమల, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# 'మహారాణి రుద్రమదేవి'కి ప్రథమ బహుమతి

## కాకతీయ నాటక కళాపరిషత్ ప్రదర్శనకు అగ్రస్థానం..

## ఉత్తమ నటి, నటుడు, దర్శకత్వ పురస్కారాలు



వరంగల్, ఆగస్టు 14 హైదరాబాద్ ఎస్టేట్: తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వర నాట్య కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉభయ రాష్ట్రాల పౌరాణిక, చారిత్రక పద్య నాటక పోటీల్లో కాకతీయ నాటక కళాపరిషత్ వరంగల్ ప్రదర్శించిన 'మహారాణి రుద్రమదేవి' చారిత్రక పద్య నాటకానికి ఉత్తమ ప్రథమ బహుమతి లభించింది. తడకమళ్ల రామచంద్రరావు రచించిన ఈ నాటకం ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. నాటకంలో రుద్రమదేవి పాత్ర పోషించిన వనారస హారిక కార్తీక్ (సురభి) ఉత్తమ నటి అవార్డును అందుకున్నారు. దేవరాజు రవీందర్‌రావుకు ఉత్తమ ద్వితీయ నటుడు అవార్డుతో పాటు ఉత్తమ దర్శకత్వ పురస్కారం లభించింది. దీంతో నాటకానికి ప్రథమ బహుమతితో పాటు నటన, దర్శకత్వ విభాగాల్లోనూ పురస్కారాలు దక్కాయి. ప్రదర్శనకు సింధూరి సంతోష్ (సురభి) లైట్ సెట్టింగ్, పరమేష్ మేకప్, ఆకుల సదానందం నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. సింధూరి కొండలరావు (సురభి) సంగీతం అందించగా, టి. వీరబ్రహ్మం (లయబ్రహ్మ) తబలా, కొరుపోజు శ్రీనివాస్‌చారి కీబోర్డుపై సహకరించారు. సహాయ దర్శకత్వాన్ని మాడిశెట్టి రమేష్ నిర్వహించారు. నాటకంలో ఎల్కుర్తి హవేలీకి చెందిన జయపసేనాని వనపర్తి రాజేంద్రప్రసాద్, చొక్కం శీను, చొక్కా వేణు, గట్ల బిక్షపతి, సిరిసి రాజేశ్వరరావు, పొడిశెట్టి ప్రకాష్, కర్రె శంకర్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.

# చలో ఢిల్లీ...... పోస్టర్ ఆవిష్కరణ

## ఏఐటియుసి ఎల్బీనగర్ నియోజకవర్గం సమితి



ఎల్బీనగర్, ఆగస్టు 14 : తెలంగాణ రాష్ట్రంలో మలిదశ ఉద్యమానికి వేదిక అయినటువంటి ఎల్బీనగర్ ప్రాంతంలోని కార్మికుల, కర్షకుల హక్కుల సాధనకై ఏఐటియుసి నిరంతరం పోరాటం సాగిస్తుందని ఏఐటియుసి మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి ఎం మద్దిలేటి స్పష్టం చేశారు. ఈ మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట న్యూ నాగోల్ లోని సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా కార్మికులను, కర్షకులను, రైతులను, వ్యవసాయ కూలీలను, యువకులను విద్యార్థులను, మహిళలను అన్ని రంగాల శ్రమజీవులను సమీకరించి సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టి నిరసనను జయప్రదం చేయాలని కోరారు. ప్రధానంగా ఉపాధి కల్పించాలి, ధరలు పెరగదాలను అరికట్టాలి, ప్రజా రంగ సంస్థలను కాపాడాలి, కార్మిక, రైతు, పేదలను హక్కులు కాపాడాలి, విద్యా, వైద్యం, సంక్షేమంపై ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. మతోన్మాదం ప్రభుత్వం నుండి దేశాన్ని కాపాడుదాం, దేశ ప్రజల సమస్యల కోసం కేంద్రంపై బలమైన పోరాటం చేస్తామని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల గళాన్ని ఢిల్లీ వీధుల్లో వినిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ శాఖ సిపిఐ సెక్రెటరీ ఉడుతల మల్లేష్ గౌడ్. కార్మికులు రాములమ్మ, సుక్కమ్మ, వెంకటమ్మ, సక్కుబాయి, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.








